విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

విభజన హామీలను అమలు చేయని మోదీ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మహబూబాబాద్ రూరల్, మే 11: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణ విభజన హామీలను అమలు చేయలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అనంతారంలో శనివారం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగసంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేసిందన్నారు. బీజేపీ కేంద్రలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుపేదలను ధనికులకే అనుకూలంగా వ్యవహరించిందని తెలిపారు. ఉత్తర భారత్‌లో ఎక్కువ ఎంపీ స్థానాలు ఉన్నాయనే ఉద్దేశంతో అధిక ప్రాధాన్యం కల్పించి, దక్షిణ భారత్‌కు నిధులు కేటాయించకుండా అభివృద్ధి చేయలేదన్నారు. మోదీ తెలంగాణ ఏర్పాటును అపహాస్యం చేస్తూ అందులోని హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గోదావరి జలాలను తెలంగాణకు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మహాలక్ష్మి, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసిందన్నారు. మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రామచంద్రునాయక్, మురళీనాయక్, కోరం కనకయ్య, పార్టీ నాయకులు అయ్యప్పరెడ్డి, ఘణపురపు అంజయ్య, దస్రూనాయక్ పాల్గొన్నారు.

ఉప్పరగూడెంలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీవి అన్నీ మోసపూరిత హామీలే..

పెద్దవంగర, మే 11: కాంగ్రెస్ పార్టీవి అన్నీ మోసపూరిత హామీలేనని, ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాం సంజయ్‌కుమార్, సుధీర్‌కుమార్, దుంపల సమ్మయ్య అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో, ఉప్పరగూడెంలో ఇంటింటా, ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీల్లో కోతలు పెట్టి, కేసీఆర్ ప్రభుత్వ పథకాల పేర్లు మార్చడం తప్ప చేసిందేమీ లేదన్నారు. నాయకులు శ్రీరాం రాము, లక్ష్మయ్య, వెంకన్న, నారాయణ, భిక్షపతి, సమ్మయ్య, షర్ఫుద్దీన్, వేణుసాగర్, యాకయ్య, టైటస్, అనుదీప్, కృష్ణ పాల్గొన్నారు.

- మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత
- గూడూరు, కేసముద్రం, బయ్యారం మండలాల్లో ర్యాలీలు, విస్తృత ప్రచారం

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

ఐదేళ్లలో రూ.100 కోట్లతో పనులు చేశా

గార్ల: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందిన మాధురిని పరామర్శిస్తున్న కవిత

గూడూరు: కొల్లాపురంలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కవిత

కేసముద్రం: ఉప్పరపల్లిలో మాట్లాడుతున్న కవిత

గూడూరు, మే 11: లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. శనివారం మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం, గోవిందాపురం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. కవిత మాట్లాడుతూ తాను ఎంపీగా గత ఐదేళ్లలో రూ.100 కోట్ల తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, గిరిజన యూనివర్సిటీ తన హయాంలోనే వచ్చిందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం, సమ్మక్క–సారలమ్మ జాతర జాతీయ హోదా కోసం అహర్నిశలు పార్లమెంట్‌లో పోరాడానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో రైతన్నలు, మహిళ లు, యువత, పేద, మధ్య తరగతి ప్రజలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుకున్నారని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కరెంట్ కోత లు, తాగునీటి గోస పెరిగాయని, పింఛన్, కల్యాణలక్ష్మి పథకాలు అందడంలేదని, రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా కొందరికే వచ్చాయని అన్నారు. రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, నాయకులు సంపత్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్‌రావు, మోహన్, సురేందర్, వెంకన్న, యాకయ్య, పాపారావు, రామారావు, లక్ష్మయ్య, గజ్జి యాకయ్య, నవీన్, అశోక్, మంగీలాల్ పాల్గొన్నారు.

రైతులు, పేదలకు అండగా ఉంటా..

కేసముద్రం: తనను మరోసారి గెలిపిస్తే రైతులు, పేదల సమస్యలపై పోరాడి అండగా ఉంటానని మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉప్పరపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమై, ఆరు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. ఎకరానికి రూ.15వేలు, రూ.2లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్ ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు లాభం లేదన్నారు. మరోసారి అవకాశం ఇస్తే పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై పోరాడుతానని అన్నారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, జాటోత్ హరీశ్‌నాయక్, సంకు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లబోయిన సార య్య, యాకరాజ్యం, సట్ల నర్సయ్య, సోమ మధుకర్‌రెడ్డి, బ్రహ్మచారి, ఉపేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రజలకు మేలు

బయ్యారం: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. శనివారం మండలంలోని బయ్యారం, గంధపల్లి, కొత్తపేటలో జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆగం కావద్దంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేయగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో తిరోగమనం వైపు పయనిస్తోందని తెలిపారు. ప్రజలు ఆడ బిడ్డగా మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, ఏనుగుల ఐలయ్య, గంగుల సత్యనారాయణ, జరుపుల శ్రీను, బండమీది సంపత్, ఆడిదల వీరభద్రం, లక్ష్మణ్‌నాయక్, వాంకుడోత్ జగన్, తాటి వెంకన్న, మురళీకృష్ణ, నీలారపు సంపత్, యాకయ్య, మండా నవీన్, కీర్తి ఉదయ్, ఉమేశ్, నవీన్, గణేశ్, ప్రశాంత్, సందీప్, పాషా, శరత్ పాల్గొన్నారు.

బయ్యారం: ఎన్నికల ప్రచారంలో నూనెలో నుంచి బజ్జీలు తీస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కవిత

బయ్యారం: ప్రచారంలో నిమ్మకాయ సోడా తాగుతున్న కవిత, జడ్పీ చైర్‌పర్సన్ బిందు



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి కవిత రోడ్డు షోలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BHAGYANAGARAM SHIRISHA (New Name), previously called as BHAGYANAGAR SIRISHA alias B. SIRISHA, D/o. BHAGYANAGARAM DEVADAS, W/o. KANUKUNTLA RAJ KUMAR, R/o. H.No. 22-5-213/24/66, Siris Green City, Deshaipet, Dist. Warangal-506006, T.S., India. and solemnly declare.
NTW-14414

CHANGE OF NAME

★I, Shamili Kasoju, W/o Naresh Kasoju, aged 35 years, Residing at HNo 27-14-21, Hasanparthy, Hanumakonda, Telangana, changed my name from Shamili Maroju to Shamili Kasoju vide affidavit dated 10.03.2023, sworn before notary Ch. Aga Reddy.
NT-01029

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్వరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11654

శ్రీక్రిష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu),
Cell: 8106820311, 9676729606
NTW-323305

PERSONAL ANOUNCEMENT

★This is a Public Notice to declare that I, Naresh Kasoju, S/o Chandrakantham Kasoju, aged 40 years, residing at H.No 27-14-21, Hasanparthy, Hanumakonda, Telangana, am known as 'Naresh K'. and 'Naresh Kasoju' and kited signature in 'abstract' mode and 'cursive writing' mode in various documents, and both belong to one and the same person, vide affidavit dated 10.03.2023, sworn before notary Ch. Aga Reddy. Hereafter I will be known as 'Naresh Kasoju' and kite my signature in 'cursive writing' mode for all future purposes.
NT-01028

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అప్రమత్తంగా విధులు చేపట్టాలి : కలెక్టర్

మహబూబాబాద్, మే 11: పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో 1,809 పోలింగ్ కేంద్రాల్లో ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్ల చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 2024, ఏప్రిల్ 25న తుది ఓటర్ల జాబితా ప్రకారం పార్లమెంట్ పరిధిలో 15లక్షల 32వేల 366 మంది ఓటర్లు, 1,432 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 14 ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి ఓటు వేసేందు కు తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధులు సౌకర్యంగా ఓటు వేసేలా అన్ని రకాలు ఏర్పాట్లు చేశామని చెప్పారు. పోలింగ్‌కు సుమారు 8,683 మంది సిబ్బందిని కేటాయించామన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎలాంటి సమస్య ఉన్నా 1950కు సమాచారం అందించాలన్నారు. 1,391 ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, 86 మందికి అత్యవసర ఓటర్ల జాబితాలో ఫామ్ 12 ద్వారా నమోదు చేసుకున్నారని వివరించారు. ఎగ్జిట్ పోల్‌పై నిషేధం ఉందన్నారు. జూన్ 4న జిల్లా కేంద్రలోని సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలలో జరిగే కౌంటింగ్‌కు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు.

సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్

మాజీ సర్పంచ్ జానకీ వెంకట్రామ్‌కు గులాబీ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, మే 11: గుర్రాలకుంట తండా మాజీ సర్పంచ్ బానోత్ జానకీ వెంకట్రామ్ సొంతగూటికి చేరారు. శనివారం ఆయనకు మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. చాప్లతండా మాజీ సర్పంచ్ బానోత్ పాండునాయక్, నాయకులు బాలు, రామచంద్రు, నాగేశ్వర్‌రావు, శంకర్, మోహన్, రాంబాబు, దస్త్రాం, సక్రాం పాల్గొన్నారు. కాగా, డోర్నకల్ మండలం ఉయ్యాలవాడకు చెందిన మారెబోయిన చుక్కమ్మ(68) అనారోగ్యంతో శనివారం మృతిచెందగా, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ధనియాకుల రామారావు, నాగేశ్వరరావు, వెంకన్న, రాంచందర్, శంకర్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు, మే 11: తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం పార్టీ శ్రేణులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించా రు. ఉగ్గంపల్లిలో ఉపాధిహామీ పనుల వద్ద రెడ్యానాయక్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందన్నా రు. కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, ఎంపీటీసీ ఉదయమ్మ కొమిరెల్లి, మాజీ సర్పంచ్ పూలమ్మ మల్లేశ్, సత్యం, అంబరీష, గంగరాజు, యాకి, బిచ్యా ఉన్నారు.

ఓటరు చైతన్య యాత్ర ప్రారంభం

కురవి, మే 11: ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య బైక్ యాత్రను శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. కురవి, కాంపెల్లి, ముల్కలపల్లి, వెంకటాయపాలెం మీదుగా మారెమ్మగుడి, ఖమ్మం రూరల్ వరకు శనివారం కొనసాగింది. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్, దివ్యాంగుల సంఘం జిల్లా నాయకుడు ఉపేందర్ గౌడ్ ఓటు వేయాలని చైతన్య పరిచే కరపత్రాలను పంచారు.

మరోసారి మోసపోవద్దు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- తొర్రూరులో విస్తృతంగా ప్రచారం

గుర్తూరులో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, మే 11: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కరెంట్ కోతలు, రైతుబంధు ఎగ్గొట్టడం, కేసీఆర్ కిట్ బంద్ చేయడం, కల్యాణలక్ష్మి రద్దు, రుణమాఫీని విస్మరించిందని దుయ్యబట్టారు. కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు అనేక పథకాలు అందించగా, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారం చేపట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలన సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఇసుక, క్రషర్, భూదందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పాలకుర్తి నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్ల నిధులు తీసుకువస్తే అభివృద్ధి పనులు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్‌ల అభ్యర్థులు సుధీర్‌కుమార్, కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కౌన్సిలర్ శ్రీనివాసరావు, నాయకులు సోమేశ్వర్‌రావు, కాలునాయక్, కుర్ర శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, కొండ వెంకన్న, భూపతి, కిరణ్, సురేశ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం

మాజీ మంత్రి దయాకర్‌రావు మండలంలోని సోమారం, గుర్తూరు, కంతాయపాలెం, మడిపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలతో కలిసి పనిచేస్తూ ప్రచారం నిర్వహించారు. చెరువుల వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో కలిసి పనిచేస్తూ ఓటు అడిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ఎండిన చెరువుల వద్దకు వెళ్లి కూలీలతో ఓటు అడుగుతూ గతంలో ఈ చెరువులు ఎలా ఉన్నాయని గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నేడు ఈవీఎంల పంపిణీ

మహబూబాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ): ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈవీఎంల పంపిణీకి అధికారులు రంగం సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం నుంచి బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పంపిణీ చేయనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అక్కడే ఈవీఎంలు, వీవీ ప్యాట్లను పంపిణీ చేయనున్నారు. మహబూబాబాద్ అసెంబ్లీకి సంబంధించిన బ్యాలెట్ యూనిట్లను జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పంపిణీ చేయనున్నారు. డోర్నకల్‌కు సంబంధించిన బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను మర్రిపేటలోని సెయింట్ ఆగస్టీ పాఠశాలలో పంపిణీ చేస్తారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 1,809 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్‌లో చొప్పున మొత్తం 3,618 బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పంపిణీకి సిద్ధం చేశారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 15,32,366 ఓటర్లు ఉన్నారు. 317 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్లాట్లు తీసుకున్న సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఆదివారం రాత్రి వరకు చేరుకోనున్నారు.

నెల్లికుదురు: మేచరాజుపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

ఇనుగుర్తి: చిన్ననాగారంలో డమ్మీ ఈవీఎం చూపి ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ కవిత కుమార్తె మహతి, కుమారుడు నయన్

నర్సింహులపేట: పకీర్‌తండాలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్: ర్యాలీగా వస్తున్న నాయకులు, ప్రజలు

డోర్నకల్: పట్టణంలో ప్రచారం చేస్తున్న వార్డు కౌన్సిలర్ హేమచంద్ర శేఖర్

చివరి రోజు ప్రచార జోరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం జోరుగా కొనసాగింది. మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం పార్టీ శ్రేణులు, ఆమె కూతురు, కొడుకు విస్తృతంగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన మోసాన్ని వివరించారు.

– నమస్తే, నెట్‌వర్క్



కేసముద్రం: ప్రచారం చేస్తున్న రాంగారావు, నారాయణరావు



దంతాలపల్లి: బొడ్లాడలో ఇంటింటా ప్రచారంలో నాయకులు